## తెలంగాణ ఆత్మ గౌరవం కే.సి.ఆర్...



5


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# కారణజన్ముడు కేసీఆర్...





- ఎంపీ వద్దిరాజు కితాబు
- తెలంగాణ విధాత..అభివృద్ధి ప్రదాత కేసీఆర్
- మాజీ మంత్రులతో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలకు హాజరు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, మహమూద్ అలీ,వీ.శ్రీనివాస్ గౌడ్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారిలతో కలిసి పాల్గొన్నారు. మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మిగతా 2లో..

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4





## సోషలిజమే ప్రత్యామ్నాయం..

4

# ఖురాన్‌ను ప్రేమించండి..!

- మహ్మద్ అబ్దుల్ ఖవీ

3



## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు నూతన వధూవరులు శ్రీవైష్ణవి-వెంకట రమణారావులకు తన ఆశీస్సులు అందజేశారు.కృష్ణమనేని పాపారావు-ప్రియాంకల కూతురు శ్రీవైష్ణవి పెళ్లి మెట్ పల్లి కిషన్ రావు-శ్రీలతల కుమారుడు వెంకట రమణారావుతో ఆదివారం రాత్రి హైటెక్స్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కుువైట్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కెరటం న్యూస్, స్పెషల్ బ్యూరో**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సంబరాలు బీఆర్ఎస్ ఎన్ ఆర్ ఐ కువైట్ అద్యక్షురాలు అభిలాష గొడిశాల గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కేటీఆర్ పిలుపు మేరకు మహేష్ బిగాల గారి సూచనలతో భారత రాష్ట్ర సమితి కువైట్ సభ్యులు మొక్కలు నాటి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అద్యక్షురాలు అభిలాష మాట్లాడుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేసారు. నైజీరియా దేశస్థుడు ఛాస్ కూడా కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యక్షురాలు అభిలాష గొడిశాల, సుబాన్ సోహెల్, సురేష్ గౌడ్, ప్రమోద్ కుమార్, అయ్యప్ప, మహబూబ్, లవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# కారణజన్ముడు కేసీఆర్...

(మొదటిపేజీ తరువాయి..)

భారీ కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పలువురు ప్రముఖులతో కలిసి తెలంగాణ తల్లి, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.ఈ వేడుకల సందర్భంగా తెలంగాణ భవన్, దాని పరిసరాలు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే, హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్"అనే హోరెత్తింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్,నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖరరెడ్డి,బాల్క సుమన్,మాలోతు కవిత, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పార్టీ ప్రముఖులు దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్,రాకేష్ కుమార్, ఉపేంద్రాచారిలతో పాటు పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేసీఆర్ పుట్టినరోజున మూడు మొక్కలు నాటిన ఎంపీ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక కేసీఆర్ మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా



రూపుదాల్చిందని వివరించారు.సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని,సస్యశ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని,అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కేసీఆర్ గారు ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ గారు జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్ ","జై కేసీఆర్ జైజై కేసీఆర్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ సూర్యుడు కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

- **మాజీ ఎంపీ నామ**
- **తెలంగాణ దశ, దిశను ప్రపంచానికి చాటిన దార్శనికుడు కేసీఆర్**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

70 ఏండ్ల తెలంగాణ స్వ రాష్ట్ర కలను నిజం చేసి, సాదించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపి మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తెలంగాణ రాష్ట్ర విధాత కెసిఆర్ కు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సారథి, స్వరాష్ట్ర సాధకుడు, అభివృద్ధి కాముకుడు, బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినం



సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగించిన ఉద్యమంలో కేసీఆర్ గారు చూపిన పట్టుదల, సమర్థ నాయకత్వం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, ఆయన పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో విశేష అభివృద్ధిని సాధించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు వేదికల నిర్మాణం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్ట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరిత హారం, ప్రభుత్వ దవాఖానల ఆధునీకరణ, కంటి వెలుగు వంటి అనేక పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి కొనసాగిందన్నారు. వందేళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం పది ఏండ్లల్లో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ పుట్టిన రోజు శుభ సందర్భంలో ఆయనకు ఆయురారోగ్యాలతో, ఆనందంతో పాటు మునుముందు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షిస్తున్నా అని నామ తెలిపారు.

# ఖురాన్‌ను ప్రేమించండి..!





- **మహ్మద్ అబ్దుల్ ఖవీ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. ఖురాన్ ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని గొల్లగూడెంలో గల తాలీముల్ ఇస్లాం మదర్సా వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో అబ్దుల్ ఖవీ ప్రధానోపన్యాసం చేశారు. ఇంత కాలం చెడు వ్యసనాలకు అలవాటు పడి సంప్రదాయాలను నిర్లక్ష్యం చేసిన, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేపటి తరం పిల్లలకు ఇస్లాం విద్యతో పాటు ఇంగ్లీషు మీడియం పాంత్యాంశాలను బోధించే.. ఇటువంటి మదర్సాలను ప్రోత్సాహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దురదృష్టవశాత్తు పాలకుల కన్ను వక్ఫ్ ఆస్తులపై పడిందని, వాటిని కాజేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. అందుకే మొన్నటికి మొన్న పార్లమెంట్లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఏ ఉద్దేశంతో తమ ఆస్తులను వక్ఫ్ చేశారో.. ఇకపై ఆ లక్ష్యం నెరవేరే స్థితి కనిపించడం లేదని వాపోయారు. తాలీముల్ ఇస్లాం మదర్సాను నిలబెట్టేందుకు కృషి సల్పుతున్న ప్రతి ఒక్కరి త్యాగం వృథా కాదని, కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు.. వరకట్న దురాచారంపైన, ఇస్లామిక్ విద్యాసంస్థల ప్రాముఖ్యత పై రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 12 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సభలో తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా సోమవారం మమత హాస్పిటల్ లో కేక్ కటింగ్ రక్తదాన శిబిరం నిర్వహించారు. కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారని అన్నారు. 2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమక పడ్డారు, ఇప్పుడు ప్రజలకు అర్థమైందని అన్నారు. బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవి కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కేసీఆర్ కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు ఓపెన్ చేయట్లేదు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లో రాత్రిపూట వర్క్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్ జె సీ కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, మండల అధ్యక్షుడు వీరునాయక్, మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు, బొమ్మెర రామ్మూర్తి, పల్లి ఉపేందర్, మాతంగి అనిల్ పోటు శరత్, మిరియాల రమేష్, మున్నా, చంటి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు

- **మొక్కులు నాటి, కేక్ కటింగ్ చేసి సంబరాలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో కేక్ కటింగ్, హరితహారం మొక్కలు నాటిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నేడు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ కారులతో కలిసి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావుతో కలిసి పార్టీ కార్యాలయం ఆవరణంలో హరితహారం మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులతో కేక్ కటింగ్ నిర్వహించి, లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ... కెసిఆర్ గారికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తాళ్లూరి జీవన్ కుమార్, ఉప్పల వెంకట రమణ, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు తోట వీరభద్రం, శీలంశెట్టి వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మరియు నాయకులు సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, వుబ్బలపల్లి నిరోష, సద్దాం షేక్, కృష్ణ ప్రసాద్, మహర్షి, బంక మల్లయ్య, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, బురాన్, ఆసిఫ్ అహ్మద్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## వీరనారీమణుల ఆశయ సాధన సమితి చేయూత

- **మృతుల కుటుంబాలకు సాయం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తేజావత్ వీరబాబు, భూక్యా విజయ్ కుటుంబాలకు సోమవారం పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో గ్రామ పెద్దలు కాంపాటి ప్రభుదాస్ , బత్తుల వెంకటేశ్వర్లు , కర్నె రామన్న , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి చేయూత అందించారు. మృతుల పెద్దకర్మను పురస్కరించుకొని కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులకు కింటా బియ్యాన్ని వితరణ చేశారు. మృతుల కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీమల నీలా , రాంబాయి ,జ్యోతి , అరుణ , పువ్వాడ ఉదయ నగర్ కాలనీ పెద్దలు , గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం బ్యాంకు, కెరటం న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మంలోని గ్లోరి జీసస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమా లను నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనను ఖమ్మం దగ్గరలో ఉన్న బీసీ గురుకులంలో స్వీపర్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిబిసిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. తిరుమలా యపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని బి. విజయ, బచ్చోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 7.5 లక్షలు ఖర్చుచేసి టాయిలెట్ల రిపేర్లు, కరెంట్ నీటి వసతి కోసం పనులు చేశామని, తమకు అడ్వాన్స్ 25 వేలు మినహా ఏ బిల్లు రాలేదని, తమకు త్వరగా బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సోషలిజమే ప్రత్యామ్నాయం..



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశానికి సోషలిజమే ప్రత్యామ్నాయమని చాటిచెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ అజెండాకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. లౌకిక, ప్రజాస్వామిక శక్తులను కూడదీయాలని కోరారు. వామపక్షాల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో సోమవారం నిర్వహించిన సీపీఐ(ఎం) సెంటర్‌శాఖల సమావేశంలో పోతినేని, నున్నా మాట్లాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మతతత్వ అజెండాకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్‌కు సహకరించాలని సూచించారు. నయా ఉదారవాద విధాన వైఖరీ, హిందూత్వ మతతత్వంతో రాజీపడే విషయాల్లో కాంగ్రెస్‌తోనూ విభేదించాలన్నారు. వామపక్ష ఐక్య కార్యాచరణ, ఉమ్మడి వేదికలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాసంఘాలను సైతం బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సీనియర్ నాయకులు అలవాల నాగేశ్వరరావు, సెంటర్ శాఖల సభ్యులు పాల్గొన్నారు.

### కేసీఆర్ బర్త్ డే సందర్భంగా..

# మధిరలో బీఆర్ఎస్ సంబరాలు..

- వేడుకల్లో కమల్ రాజు డ్యాన్స్
- మానసిక వికలాంగులకు అన్నదానం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

కెసిఆర్ జన్మదినం సందర్భంగా మధిరలోని ఆదరణ ఫౌండేషన్ మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తదితరులు డ్యాన్సులు చేసి ఆనందం పంచుకున్నారు. మానసిక వికలాంగుల తో కలిసి కేక్ కట్ చేసి వారికి కేక్ తినిపించి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరంశెట్టి నరహరి, యెన్నంశెట్టి అప్పారావు, లంకె మల్ల నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య, పేరంశెట్టి కృష్ణారావు, ఎస్కె ఖాదర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదరణ ఫౌండేషన్ లో మానసిక వికలాంగులుకు అన్నదానం, కేక్ కటింగ్ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై మానసిక వికలాంగులతో కలిసి కేక్



కటింగ్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మరింత ఆయురారోగ్యాలతో



మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తిరువీధుల వెంకటేశ్వరరావు స్వల్ప అస్వస్థత తో ఉండడంతో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు



నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బిక్కి కృష్ణ ప్రసాద్, చావా వేణు, కర్నాటి శ్రీనివాసరావు, ఎన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరావు,నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణరెడ్డి, కపిలవాయి జగన్మోహన్ రావు రామిరెడ్డి, చిప్పగిరి ప్రసాద్, భువనగిరి నారాయణరావు, మారబోయిన ప్రసాద్, పరిస శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, ఉమామహేశ్వర్ రెడ్డి, తోగరు ఓంకార్, ఖాదర్, నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, నాగబాబు, వేల్పుల శివ, ఖురేషి, నాగులవంచ రామారావు, హనుమంతరావు, చీదిరాల రాంబాబు తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## 48వ డివిజన్‌లో అంబరం తాకిన కేసీఆర్ బర్త్ డే సంబురం...

- కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో వేడుకలు
- కోలాటం నృత్యాలు, బాణాసంచా కాల్చి సంబరాలు
- కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ జాతిపిత, తెలంగాణ రథసారథి మాజీ ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ బాపు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి తెలంగాణ బాపుకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను అనేక పోరాటాలు, ఉద్యమాలతో, దీక్షలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర వీరుడు కేసీఆర్ వారు నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఈ తెలంగాణ ప్రజల ఆశీస్సులతో ఆ భగవంతుని కృపతో ఇటువంటి అనేక పుట్టిన రోజులు జరుపు కోవాలని ఆదిశగా భగవంతుని ఆశీస్సులు వారికీ ఎల్లప్పుడు ఉండాలని తెలియజేశారు. ఈ జన్మదినం వేడుకల్లో కార్పొరేటర్ శీలం శెట్టి వీరభద్రం రమా, టి.ఆర్.ఎస్ యువనేత తోట రమేష్, డివిజన్







ఎక్స్ కౌన్సిల్ సభ్యుడు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, గుత్తి నవీన్, కునుపూరి మహేష్, పిట్టల ప్రవీణ్, వేముల మురళీ, రవీందర్ మధు, బుడిగం వెంకన్న,రాము, అరవింద్, వీరస్వామి కనకం బద్రం, మోటా కుమార్ కులుకూరు మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవం కే.సి.ఆర్...

- **గుండాల కృష్ణ యస్.బి.ఐ.టి.లో మొక్కలు నాటి ఉద్యమ నేత జన్మదిన వేడుకలు**

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

మలిదశ తెలంగాణా ఉద్యమ నేత, రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా స్థాయిన యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నిలిపి అసాధ్యమనుకున్న రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసిన కే.సి.ఆర్. మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కృష్ణ కోరారు. తన



ప్రాణాలను సైతం లెక్కించక సాధించిన తెలంగాణా రాష్ట్రం దేశ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువచ్చిందని వారు గుర్తు చేసారు. కే.సి.ఆర్. పాలనా కాలం రాష్ట్ర నిర్మాణంలో సువర్ణక్షరాలతో లిఖించదగినదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. రైతులు, విద్యార్థులు మరియు మహిళలు కే.సి.ఆర్. పాలనలో బంగారు తెలంగాణాకు సాక్షులు అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కే.సి.ఆర్. పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన కారణజన్ముడు కేసీఆర్

- **మాజీ ఎమ్మెల్యే డా.చంద్రావతి...**
- **పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కు శుభాకాంక్షలు...**
- **ప్రత్యేక హెూమంలో ఎమ్మెల్సీ కవితతో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

70 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర సాధన కలను నిజం చేసి సాధించడమే కాకుండా... నూతన రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి...రెండు దఫాలుగా పదేళ్లపాటు రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించి... దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దిన తెలంగాణ జాతిపిత, ప్రగతి విధాత కెసిఆర్ తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి కొనియాడారు. సోమవారం కేసిఆర్ బర్త్ డే సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలుసుకొని నేరుగా శుభాకాంక్షలు




తెలియజేసిన డాక్టర్ చంద్రావతి అనంతరం ఎమ్మెల్సీ కవితతో కలిసి నిర్వహించిన ప్రత్యేక హెూమం



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కెసిఆర్ కారణజన్ముడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని డాక్టర్ చంద్రావతి అన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్నారని అన్నారు. కేసీఆర్ అమలు చేసిన ఎన్నో బృహత్తర సంక్షేమ పథకాలు భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హర్ ఘర్ జల్ పథకం తెలంగాణలో కేసీఆర్ అమలు చేసిన మిషన్ భగీరథ ఇంటింటికీ నల్లా నీళ్ల పథకం ఆనవాళ్లేనని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకంగా అందిస్తున్న కిసాన్ సమ్మాన్ యోజన పథకం తెలంగాణలో కేసీఆర్ అమలు చేసిన రైతుబంధు పథకం గుర్తులేనని ఆమె అన్నారు. దళిత బంధు, రైతు బీమా, రైతులకు రుణ మాఫీ, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్, లాంటి ఎన్నో పథకాలు దేశ చరిత్రలో నిలిచిపోతాయని ఆమె అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ చంద్రావతి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.





**ఆయన ఆశయం రక్తం కొరత లేని సమాజం నిర్మాణం..** రక్తం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు వదలకూడదని ఆయన తలంపు.. ఒకప్పుడు రక్తదాతల కోసం ఎదురుచూసి సకాలంలో రక్తం అందక తన తండ్రి పడ్డ కష్టం మరొకరు పడకూడదన్న పవిత్రమైన ఆశయం.. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు చిరుప్రాయంలోనే బలిపీఠం ఎక్కవద్దన్నది ఆయన మహోన్నత లక్ష్యం.. అందుకే ఒక మంచి లక్ష్యంతో వేసిన అడుగులు ఏకంగా 35 వేల కుటుంబాల లో వెలుగులు నింపాయి. అలుపెరగకుండా సాగుతున్న ఆయన రక్తదాన ప్రస్థానంలో వేలాది మంది ఆత్మ బంధువులను పరిచయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. స్టెతస్కోప్ పట్టాలనుకుని తండ్రి కోరికతో చాక్‌పీస్ పట్టి వృత్తిపరంగా టీచర్‌గా పాఠాలు బోధిస్తూనే.. ప్రవృత్తిగా సమాజ సేవ చేస్తూ.. పది మంది స్నేహితులతో మొదలై నేడు వేలాది మంది సైనికులతో సేవలు అందిస్తు న్నారు. అందుకే మానవత్వానికి వన్నె తెస్తున్న ఆయన ఆశయాన్ని ఎందరో ప్రముఖులు గుర్తించి ప్రశంసిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, ఆర్టీసీ ఎండి సజ్జనార్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులు ఆయనను ప్రశంసించి అభినందించారంటే ఆయన చేస్తున్న పోరాటం ఏ పాటిదో మనం గుర్తించ వచ్చు. ఇంతకూ ఆయన ఎవరినేగా మీ సందేహం..!! 35 వేల కుటుంబాలలో రక్తం అందించి మార్గదర్శిగా పేరు సంపాదించుకున్న **జర్పుల బాలు అలియాస్ బిక్కులాల్(జే.బి).**

శామ్, ఫిబ్రవరి17 (కెరటం ప్రతినిధి)

# ఆపదలో రక్తబంధువు

## జర్పుల బాలు







**సర్వారంలో మెరిసిన కాంతిరేఖ బాలు...**

సుజాతనగర్ మండలం సర్వారం పంచాయతీ(కోయగూడెం) గ్రామానికి చెందిన పుణ్యదంపతులు జర్పుల రామ్‌జీ-లక్ష్మిలకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వీరిలో మూడో సంతానమే జర్పుల బాలు. ఓ కుగ్రామానికి ఆనాడు కనీస మౌలిక వసతులు కూడా ఉండేవి కావు. తండ్రి సింగరేణి ఉద్యోగిగా పనిచేస్తూ పిల్లలను ఎంతో నిబద్ధతతో పెంచారు ఆ దంపతులు.

- నాన్న కష్టం మరొకరికి రాకూడదనే లక్ష్యంతో అడుగులు
- స్టెతస్కోప్ పట్టాలనుకుని తండ్రి కోరికతో చాక్‌పీస్ పట్టిన బాలు...
- వృత్తిపరంగా టీచర్‌గా పాఠాలు బోధిస్తూనే.. ప్రవృత్తిగా సమాజ సేవ..
- 2014లో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు..
- నేటితో తొమ్మిది వసంతాలు పూర్తి
- పది మంది స్నేహితులతో మొదలై నేడు వేలాది మంది సైనికులతో సేవలు
- 35వేల కుటుంబాలకు రక్తం పంచిన ధీశాలి
- జేడీ లక్ష్మీనారాయణ, సజ్జనార్ లాంటి ప్రముఖుల ప్రశంసలు
- రక్తం కొరతలేని సమాజం కోసం నిరంతర తపన
- రక్తం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు వదలకూడదని తలంపు







ఆ రోజుల్లో తన తండ్రికి ఉన్న గౌరవ మర్యాదలు మరింత రెట్టింపు చేయా లన్న ఆలోచనలతో చిన్న నాటి నుంచే చదువులో రాణించారు. అందు కోసం ఒక లక్ష్యంతో సర్కారు బడిలో అడుగు పెట్టారు. 1 నుంచి ఐదో తరగతి వరకు కోయ గూడెం ఆశ్రమ పాఠశాలలో చదివారు. అనంతరం 6 నుంచి పదో తరగతి వరకు కొత్తగూడెంలోని సెయింట్ ఆండ్రూస్ పాఠశాలలో చదివారు. అనంతరం ఇంటర్మీడియట్‌ను కొత్తగూడెంలోని మార్గదర్శి కాలేజీలో, డిగ్రీని రామచంద్ర కాలేజీలో పూర్తి చేశారు. సత్తుపల్లిలో ని మదర్ థెరిస్సా కాలేజీలో చేరి బి.ఈడీ పూర్తిచేశారు.

**స్టెతస్కోప్ పట్టాలనుకుని తండ్రి కోరికతో చాక్‌పీస్ పట్టిన బాలు...**

మంచి లక్ష్యంతో చదువులో ముందుకు సాగుతున్న బాలుకు చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలన్న కోరిక బలంగా ఉండేది. తాను ఒక డాక్టర్‌గా సమాజానికి తనవంతు సేవ చేయాలని ఆశించేవారు. అందుకోసం ఎంతో కష్టపడి చదివేవారు. కానీ తన తండ్రికి మాత్రం సమాజానికి మేధావులను అందించే టీచర్‌గా బాలుని చూడాలని కోరిక ఉండేది. తన తండ్రి కోరిక మేరకు బాలు బిఈడీ పూర్తి చేసి 2003లో టీచర్ కొలువు సాధించారు. అనంతరం సుజాతను వివాహం చేసుకున్నారు. వీరికి ప్రస్తుతం కూతురు చందన లాస్య, కుమారుడు సాయిరాం తేజ్ ఉన్నారు. టీచర్ కొలువు సాధించక ముందు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చేరాలని ఎంతో ప్రయత్నించారు. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన బాలు కుటుంబ సభ్యులు ఒప్పుకో కపోవడంతో ఫిజికల్ ఈవెంట్స్‌కు వెళ్లకుండా ఆగిపో యారు. అంతేకాకుండా గ్రూప్ -2 సైతం ప్రయత్నించారు. కాగా తన తండ్రి కోరిక మేరకు టీచర్‌గా ఉద్యోగం సాధించి 2003లో ములకలపల్లిలోని కొబ్బరిపాడు గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. అనంతరం పాల్వంచలోని గంగదేవిగుప్ప ప్రైమరీ స్కూల్‌లో పనిచేసి ప్రస్తుతం చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప ప్రైమరీ స్కూల్‌లో పనిచేస్తున్నారు. ఉద్యోగ రిత్యా ప్రస్తుతం చుంచుపల్లి హౌసింగ్ బోర్డులో నివాసం ఉంటున్నారు.





**పది మందితో ప్రారంభమై... వేలాది మంది సైనికులతో సేవలు...**

తన తండ్రికి రక్తం అవసరం సమయంలో బాలు తిరిగిన ఆస్పత్రులు.. బ్లడ్ బ్యాంకుల వద్ద సామాన్య ప్రజలు పడుతున్న సమస్యలను చూసి చలించిపోయారు. ఆ తరుణంలో తనకు మహోన్నతమైన ఆలోచనకు అంకురార్పణ జరిగింది. తన స్నేహితుల ద్వారా కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో అవసరం ఉన్న వారికి రక్తం ఏర్పాటు చేయాలని తలిచారు. అనుకున్నదే తడవుగా తన స్నేహితుల నుంచి కూడా మంచి ప్రోత్సాహం అందింది. అలా ప్రారంభమైన తన ఆలోచన 2014లో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటుకు అడుగులు పడింది. అలా ప్రారంభమైన క్లబ్‌లో 2016లో వాటాప్స్ గ్రూప్ ద్వారా రక్తదానం చేసే సైనికులను ఒక వేదిక మీదుకు తీసుకువచ్చారు. అలా పది మందితో ప్రారంభమైన ఈ మహోన్నత కార్యక్రమం నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించడమే కాకుండా వేలాది మంది రక్తదాన సైనికులను తయారు చేసి ఇప్పటి వరకు 35వేల కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా నిలిచారు. నేటితో తొమ్మిదో వసంతం పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగుపెట్టబోతోంది.

**మెగాస్టార్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకుని..**

స్టాలిన్ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి చెప్పినట్టు ఒకరు మనకు సహాయం చేస్తే థ్యాక్స్ చెప్పకుండా అవసరం ఉన్న మరో ముగ్గురికి సాయం చేయాలన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుని బ్లడ్ అవసరం ఉన్న వారు సాయం పొందిన తర్వాత అవసరం ఉన్న మరో ముగ్గురికి రక్తదానం చేయాలని చెప్తూ వేలాది మంది రక్తదాతలను తయారు చేశారు బాలు. చిరంజీవితో పాటు సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, ఆర్టీసీ ఎండి సజ్జనార్, నల్లమోతు శ్రీధర్, స్వామి వివేకానంద, డాక్టర్ అబ్దుల్‌కలాం జీవిత చరిత్రను చదివి వారి సేవా గుణానికి ప్రభావితమై తన వంతు సమాజ సేవకు కృషి చేస్తున్నాడు బాలు. ఆయన చేస్తున్న సేవలకు గాను ప్రముఖుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయన సేవలను గుర్తించి ఎన్నో అవార్డులను సైతం అందజేశారు. జాతీయ స్థాయిలో కూడా ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని దేశవ్యాప్తంగా గుర్తించి వారికి బ్లడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదేండ్లుగా సన్మానాలతో పాటు యంగ్ ఇండియన్ సేవా పురస్కారాలను సైతం అందజేస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారు. అంతేకాకుండా 2022, 2024 సంవత్సరాల్లో రాష్ట్రంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అందజేశారు.







## రక్తం కొరతలేని సమాజమే లక్ష్యం : జర్పుల బాలు

రక్తం కొరతలేని సమాజమే లక్ష్యం. రక్తం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు వదలకూడదన్నదే నా ఆశయం. అంతేకాకుండా రక్తదానంపై ఇప్పటికీ చాలా మందిలో చాలా అపోహలు ఉన్నాయి. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటుగా శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ తగ్గుతుంది. తోటి వారికి సాయం చేయాలన్న ఆలోచన చిన్ననాటి నుంచే ప్రతి ఒక్క తల్లిదండ్రులు నేర్పాలి. పర్యావరణ పరిరక్షణకు నిబద్దత, బాద్యతతో వ్యవహరించాలి. ముఖ్యంగా తలసేమియా బాధిత చిన్నారుల విషయంలో ప్రభుత్వం బాద్యత తీసుకోవాలి. వారికి అండగా నిలవాలి.

